‘కంటివెలుగు’ దేశానికే ఆదర్శం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- గ్రామాల్లో ప్రారంభమైన కంటి పరీక్షలు
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు, నాయకులు

ముధోల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని గురువారం ముధోల్‌లో ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన వారంతా తప్పనిసరిగా కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. దృష్టి లోపాలుంటే అవసరమైన వారికి కంటిఅద్దాలు, మందులు అందజేస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, సర్పంచ్ రాజేందర్, ఖలీద్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, నలంద పాల్గొన్నారు.

కడెం: మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ అలెగ్జాండర్ కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ గజనన్, ఎంపీడీవో లింబాద్రి, వైద్యాధికారి అనిల్, సర్పంచ్ అనూష ఉన్నారు.

కుభీర్: మండలంలోని పార్డి(బి), మాలేగాం గ్రామాల్లో ఎంపీపీ తూము లక్ష్మీబాయి కంటివెలుగు శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శంకర్, సర్పంచ్ సాయన్న, ఎంపీటీసీ శ్యాంరావ్, సర్పంచ్ అర్చన, పార్డి(బి) సర్పంచ్ పుష్ప, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల : మండలంలోని వెంకూర్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ గజ్జారాం యాదవ్, జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి ప్రారంభించారు. సర్పంచ్ మగ్గిడి శృతి, సింగిల్‌విండో చైర్మన్ సట్ల గజ్జారాం, తహసీల్దార్ కలీం, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, వైద్యురాలు శృతిరెడ్డి, ఎంపీవో రహీం ఉన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. పరీక్షలు చేసి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేస్తారని.. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జెడ్పీ సీఈఓ సుధీర్, మండల ప్రత్యేకాధికారి నర్సింహారెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో సాయిరాం, ఎంపీఓ సురేశ్‌బాబు, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, గంగాధర్, వైద్యులు నిఖిల, సౌమ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


ముధోల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కంటి పరీక్ష చేసుకుంటున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

తానూరు: 18 ఏళ్లు నిండిన వారంతా కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ సాగరాబాయి అన్నారు. బామ్ని గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దాగాంలో తహసీల్దార్ వెంకటరమణ, సర్పంచ్ సావిత్రిబాయి శిబిరాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మోహన్‌సింగ్, ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, బి.రాజన్న తదితరులు ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ కల్పన ప్రారంభించారు. ఈ సందర్భంగా 160 మందికి నేత్ర పరీక్షలు చేసి 41 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ సూర్యకాంత్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, గజానంద్, సీఐ చంద్రశేఖర్, ఎస్సై శ్రీకాంత్, వైద్యులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: ప్రజలకు అంధత్వం నివారించేందుకే ప్రభుత్వం కంటివెలుగుకు శ్రీకారం చుట్టిందని మండల ప్రత్యేకాధికారి క్రాంతికుమార్ అన్నారు. గురువారం మండలంలోని భాగాపూర్, బిలోలి గ్రామాల్లో నేత్ర పరీక్షలు చేశారు. ఎంపీపీ లలిత, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో సల్మాన్‌రాజ్, వైద్యులు రంజిత్, లోకేశ్వరం పీహెచ్‌సీ వైద్యులు సందీప్, తేజస్విని, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, సర్పంచ్‌లు సవిత, గంగాధర్, ముత్తగౌడ్, కార్యదర్శి అశోక్ తదితరులు ఉన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంతోపాటు ఆలూరు గ్రామాల్లో కంటివెలుగు శిబిరాలను జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. రైతుబంధు జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తహసీల్దార్ సంతోశ్‌రెడ్డి, ఎంపీడీఓ సరోజ, సర్పంచ్‌లు దండురాధ, సుజాత, వైస్ ఎంపీపీ రాధ, ఆలూరు పీఏసీఎస్ చైర్మన్ మాణిక్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని నందన్ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ కొండ్ర రేఖ ప్రారంభించారు. సర్పంచ్ సురేశ్, జెడ్పీటీసీ చిన్న రామయ్య, ఎంపీటీసీ నర్సమ్మ, కంటివెలుగు జిల్లా ప్రత్యేకాధికారి అంజిప్రసాద్, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ వనజ, ఎంపీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: సోన్ మండలం న్యూవెల్మల్-బొప్పారం పీహెచ్‌సీ పరిధిలోని న్యూవెల్మల్ గ్రామంలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సోన్ ఎంపీపీ మానస, జెడ్పీటీసీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. న్యూవెల్మల్ సర్పంచ్ గంగామణి, ఎంపీటీసీ నాగయ్య, వైద్యురాలు సమత పాల్గొన్నారు.

భైంసా: బాసరలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ సునీత ప్రారంభించారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్యాంసుందర్, రమేశ్ ఉన్నారు.

మామడ: మండలంలోని తోటిగూడ గిరిజన గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ఎంపీపీ అమృత ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి తదితరులు ఉన్నారు.


కళ్లద్దాలు అందిస్తున్న కుభీర్ ఎంపీపీ లక్ష్మీబాయి


తానూరు: బామ్నిలో ప్రారంభిస్తున్న సాగరాబాయి


నర్సాపూర్(జి):నందన్‌లో ఎంపీపీ రేఖ..


భైంసారూరల్: నేత్ర పరీక్షల వద్ద ఎంపీపీ కల్పన


నిర్మల్‌రూరల్: ఎల్లపల్లిలో ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డికి కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు


శిబిరం వద్ద సారంగాపూర్ జెడ్పీటీసీ రాజేశ్వర్‌రెడ్డి


లోకేశ్వరం: భాగాపూర్‌లో ఎంపీపీ లలితకు కంటి పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది


బాసరలో కళ్లద్దాలు అందిస్తున్న నాయకులు

క్లుప్తంగా

కుంటాల ఎస్సైగా సాయికిరణ్



కుంటాల : కుంటాల ఎస్సైగా పి.సాయికిరణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సుమాంజలి బదిలీపై భైంసా టౌన్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని నూతన ఎస్సై తెలిపారు. అనంతరం వీరిని సర్పంచ్‌ల సంఘం మండల కన్వీనర్ ప్రదీప్‌కుమార్, సర్పంచ్ చంద్రకాంత్‌పటేల్, అనిల్ తదితరులు సన్మానించారు.

సైక్లిస్టుకు క్లబ్ చేయూత


సైకిల్ అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కడెం: యువత క్రీడల్లో రాణించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన దస్తురాబాద్ మండలం దేవునిగూడెం గ్రామానికి చెందిన మౌనికకు సైకిల్ అందించి సన్మానించారు. అనంతరం పేదలకు రూ.ఐదు వేల విలువైన దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యులు నితీశ్‌రాజా, సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రాజన్న, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి స్వామి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ముధోల్: మండల కేంద్రంలోని యశ్వంత్‌నగర్ కాలనీలో నలంద బుద్ధవిహార్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, కోఆప్షన్ సభ్యుడు ఖలీద్, నలంద, బుద్ధ విహార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం


క్యారమ్ ఆడుతున్న జడ్జి అజయ్‌కుమార్

భైంసాటౌన్: పట్టణంలో గురువారం భైంసా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు ప్రారంభించారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని భైంసాలోని బార్ అసోసియేషన్ భవనంలో పోటీలను భైంసా ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి అజయ్‌కుమార్ ప్రారంభించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోయిడి రఘువీర్, న్యాయవాదులు తాడేవార్ సాయినాథ్, మునీర్ అహ్మద్, తదితరులున్నారు.

వసతుల కల్పనకు కృషి

కుంటాల: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీవో రహీం పేర్కొన్నారు. గురువారం మండలంలోని విఠపూర్‌లో పంచాయతీ రికార్డులను పరిశీలించారు. నీటి, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం నర్సరీని పరిశీలించారు. సర్పంచ్ లక్ష్మి, కార్యదర్శి కవిత, ఎఫ్‌ఏ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వాలి

నిర్మల్‌టౌన్: ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న నేపథ్యంలో బీసీ విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా స్టడీ మెటీరియల్ అందించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. బీసీ స్టడీ సెంటర్‌లో శిక్షణ తీసుకున్న వారికి ఇప్పటికీ మెటీరియల్ ఇవ్వలేదన్నారు. గ్రూప్-2, గ్రూప్-4 ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేందుకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయాలని కోరారు.

ధైర్యానికి మారుపేరు మహారాణా ప్రతాప్


నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: స్ఫూర్తి, ధైర్యానికి మహారాణా ప్రతాప్‌సింగ్ మారుపేరని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ప్రతాప్ సింగ్ వర్ధంతి నేపథ్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని మినీట్యాంక్ బండ్ ప్రాంతంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్‌పుత్ సంఘం అధ్యక్షులు టి.లక్ష్మణ్‌సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, ఉప్పు కృష్ణంరాజు, సభ్యులు నారాయణ సింగ్, కిషన్‌సింగ్, సాయి, సుశీల్ ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	80
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	100
అల్లం	50
ఎల్లిగడ్డ	50
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	25

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : వీరసింహారెడ్డి
నారాయణ : వారసుడు
వెంకటేష్ : వాల్తేరు వీరయ్య

ఆధార్‌ను జాబ్‌కార్డుతో అనుసంధానించాలి


సిబ్బందితో మాట్లాడుతున్న ప్రసాద్

లక్ష్మణచాంద: ఉపాధి కూలీలు తమ ఆధార్‌ను జాబ్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలని అదనపు డీఆర్డీఓ ఓస ప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఈజీఎస్ సిబ్బందితో మాట్లాడారు. జాబ్ కార్డుదారుల ఆధార్ అప్‌డేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఏపీవో ప్రమీల, టీఏలు దినేశ్, నారాయణ, ఆయా గ్రామాల క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు ఉన్నత చదువులు చెప్పించాలి

సారంగాపూర్: ఆడపిల్లలకు ఉన్నత చదువులు చెప్పించాలని ఇన్‌చార్జి సీడీపీఓ విజయగౌరి అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో గురువారం మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయ సమీపంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్‌చార్జి సీడీపీఓ.. ఐకేపీ మహిళలకు, ఆడపిల్లల చట్టాలు, హక్కులు, బేటీ బచావో- బేటీ పడావోపై అవగాహన కల్పించారు. అనంతరం బాలికల రక్షణలో భాగంగా ఆడపిల్లలను రక్షిద్దాం-ఆడపిల్లలను చదివిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ సామల పద్మ, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): ఈనెల 24న జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థినులు, వారి తల్లులకు గ్రామసభ నిర్వహించారు. అనంతరం బేటీ బచావో- బేటీ పడావోపై అంగన్‌వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ మల్లేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనిదేవి, అంగన్‌వాడీ టీచర్ల మండల అధ్యక్షురాలు గంగామణి, టీచర్లు గంగవ్వ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.


తానూరు: ఎల్వి ప్రాథమిక పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్లు

తానూరు: మండలంలోని ఎల్వి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావోపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనిత మాట్లాడుతూ విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంత్ షిండే, ఉపాధ్యాయులు సుధాకర్, గీత, అంగన్‌వాడీ టీచర్లు సులోచన, లక్ష్మి తదితరులు ఉన్నారు.

భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే జ్ఞానం

నిర్మల్‌రూరల్: భారతదేశం వివిధ జాతుల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే జ్ఞానమని కేంద్ర సంక్షేమ అభివృద్ధి శాఖ బోర్డు సభ్యులు తుర్క నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఎంఈవోలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. దేశంలో దాదాపు 313 సంచార జాతులు, 198 విముక్త జాతుల ఉన్నాయని తెలిపారు. వీరందరికీ రాజకీయ ఫలాలు, స్వతంత్ర ఫలాలు, అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసిందన్నారు. వివిధ సంచార, విముక్త జాతుల వారికి ఉపాధి కల్పించి వారి పిల్లలకు 12తరగతి వరకు ఉచితంగా విద్యను అందించాలని నిర్దేశించబడిందన్నారు. భారతీయ జీవన విధానం, యోగ, ఆయుర్వేదం ప్రపంచంలో అందరికీ ఆదర్శమన్నారు. నాణ్యమైన విద్య గురువుల ద్వారా మాత్రమే అందించబడుతుందని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థిని పరిపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దేది విద్య అని, ఉపాధ్యాయులందరూ తమ పాఠ్యాంశ బోధనతో పాటు భారతీయ సంస్కృతి, విలువలు, శాస్త్రవేత్తల మూలాలను, పరిశోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. డీఈవో రవీందర్‌రెడ్డి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, డీఎస్పీ జీవన్‌రెడ్డి ఉన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న నరసింహ

భాషాపండితులు, పీఈటీలకు న్యాయం చేయాలి

నిర్మల్‌రూరల్: ప్రభుత్వం త్వరలో చేపట్టే ఉపాధ్యాయ బదిలీల్లో భాషా పండితులు, పీఈటీలకు న్యాయం చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, తుడిశెట్టి రవికాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తమ సంఘ భవనంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. విద్యాహక్కు చట్టం ప్రకారం గతేడాది అసెంబ్లీలో సీఎం ఇచ్చిన హామీ మేరకు ప్రాథమిక పాఠశాలల్లో 5000 హెచ్‌ఎం పోస్టులను మంజూరు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే ఉన్నతీకరించిన భాషా పండితులు, పీఈటీలకు జీవోనెంబర్ 12 ,13 ప్రకారం వారికి పదోన్నతులు కల్పిస్తేనే రాష్ట్రంలో పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. జీవో నెంబర్ 317 ద్వారా ఇతర జిల్లాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు.

ఇంగ్లిష్ మీడియం ఉపాధ్యాయులకు..

నిర్మల్‌రూరల్: ఉపాధ్యాయుల పదోన్నతుల్లో తమకు పోస్టులు కేటాయించి న్యాయం చేయాలని కోరుతూ గురువారం డీఈవో కార్యాలయంలో జిల్లా ఇంగ్లిష్ మీడియం ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను నెలకొల్పి ప్రాథమిక ఉపాధ్యాయులను నియమించినా.. పీఎస్ హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో ఇంగ్లీష్ మీడియం పోస్టులను కేటాయించకపోవడం శోచనీయమన్నారు. ఖాళీల జాబితాల్లో తెలుగు, ఉర్దూ, మరాఠీ మీడియంల్లో పోస్టులను చూపి, ఇంగ్లీష్ మీడియం పోస్టులకు మాత్రం చోటివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో ఫోరం ప్రతినిధులు బాశెట్టి ప్రమోద్‌రాం, సిందే దత్తాద్రి, నరేశ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ఖానాపూర్: ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ శనిగారపు కమలాకర్, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మురళీకృష్ణ కోరారు. గురువారం మండలంలోని మస్కాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 28 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నీరటి ప్రవీణ్, జన్నారపు అరవింద్, కల్యాణ్, వంశీ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా అధ్యక్షురాలికి వినతిపత్రం ఇస్తున్న నేతలు

ముగిసిన లేజర్‌బాల్ క్రికెట్ పోటీలు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభించిన లేజర్‌బాల్ క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఫైనల్‌లో హిందూస్తాన్ క్రికెట్ క్లబ్‌తో నిర్మల్ క్రికెట్ క్లబ్ తలపడగా హిందుస్థాన్ క్రికెట్ క్లబ్ జట్టు విజేతగా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ సందీప్ అందుకున్నాడు. విజేతగా నిలిచిన జట్టుకు మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కృష్ణ,ఫారన్, ఉపాధ్యక్షులు రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.


బహుమతి గెలిచిన హిందుస్థాన్ క్రికెట్ క్లబ్ జట్టు

దివ్యాంగ విద్యార్థుల సర్వే

కుంటాల : డీఈవో రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో బడి బయట ఉన్న దివ్యాంగులైన విద్యార్థుల గుర్తింపు సర్వేను గురువారం చేపట్టారు. సర్వేలో ఐఈఆర్పీ శంకర్, సీఆర్పీ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో భక్తుల సందడి

కుంటాల : రెండో షిరిడీగా పేరుగాంచిన మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా వివిధ గ్రామాల మహిళలు ఆలయానికి తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

డ్రెయినేజీ పనులు పరిశీలన

ఖానాపూర్: పట్టణంలోని ఐదోవార్డు పరిధిలో రూ.20లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ పనులను గురువారం కౌన్సిలర్ పరిమి లత, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు సురేశ్ పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని అధికారులు, సిబ్బందిని కోరారు.

అటెన్షన్ ప్లీజ్.. కోతకు గురైన రోడ్డు



భైంసాటౌన్: భైంసా-దేగాం వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదకరంగా మారింది. భారీవర్షాలకు భోకర్ చౌరస్తా తర్వాత దేగాం వంతెన సమీపంలో రోడ్డు పక్కన మట్టి కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాత్రి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: కొండయ్య, ఆర్‌అండ్‌బీ డీఈఈ, ఫోన్:94408 18091

పరామర్శ

ముధోల్: మండల కేంద్రానికి చెందిన పాటేకర్ రాందాస్ తల్లి పాటేకర్ కొండిబాయి ఇటీవల మరణించింది. కాగా గురువారం బాధిత కుటుంబసభ్యులను తెలంగాణ జన సమితి ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కుమార్ పరామర్శించి ఓదార్చారు.